నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్ నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, బుధవారం 1 మే 2024 | MAHABUBNAGAR NARAYANPET

రూ.2.36లక్షలు స్వాహా..

- బాధితుడిపి ర్యాదుతో కేసు నమోదు

తిమ్మాజిపేట, ఏప్రిల్ 30 : అకౌంట్‌లోని డబ్బులను తీసుకుందామని బ్యాంక్‌కు వెళ్లిన వ్యక్తి.. తన ఖాతాలో డబ్బులు లేవని తెలియడంతో నిర్ఘాంతపోయాడు. వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిన ఘటన తిమ్మాజిపేట మండలం అప్పాజిపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. అప్పాజిపల్లికి చెందిన రైతు బోయ వెంకటేశ్‌కు తిమ్మాజిపేట యూబీఐలో ఖాతా ఉన్నది. కాగా అతని అకౌంట్‌లో రూ.2.36లక్షలకు పైగా డబ్బులున్నాయి. అయితే అతడు ఏప్రిల్ 25న డబ్బులు తీసుకుందామని బ్యాంక్‌కు వెళ్లగా, ఖాతాలో డబ్బులు లేవని సిబ్బంది చెప్పడంతో అవాక్కయ్యాడు. వెంటనే బ్యాంక్ స్టేట్‌మెంట్ తీసుకోగా ఫిబ్రవరి 26 నుంచి మార్చి 3 వరకు పలు దఫాలుగా అతని ఖాతా నుంచి మొత్తం నగదు వేరే అకౌంట్‌కు బదిలీ అయినట్లు గుర్తించారు. వెంకటేశ్ మొబైల్‌లో ఉన్న రెండు యూపీఐల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహబూబ్‌నగర్‌లో కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో చీకట్లోనే సమావేశం కొనసాగిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

కరెంట్ కటకట..

- పాలమూరులో గంటసేపు కరెంట్ కట్
- చీకట్లోనేబీఆ ర్ఎస్ నేతలమీటింగ్
- కాంగ్రెస్ సర్కారుపైశ్రీని వాస్‌గౌడ్ ఆగ్రహం

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ పాలనలో పవర్ ప్రాబ్లమ్స్ ఎక్కువయ్యాయి. మంగళవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. అయితే మీటింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే కరెంట్ పోయింది.. దాదాపు గంటసేపటి వరకు పవర్ రాలేదు. దీంతో చేసేది లేక చీకట్లోనే సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలతో జనం, రైతులు సతమతమవుతున్నారని శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అంధకారంగా కాంగ్రెస్ మార్చుతున్నదని ధ్వజమెత్తారు. కరెంట్ సరఫరాలో కోతలు విధిస్తున్నా రాష్ట్ర మంత్రులు మాత్రం అసలు ఒక్క నిమిషం కూడా కరెంట్ పోవడం లేదని అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటలు వెలుగులు విరజిమ్మాయని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచితంగా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. నాటి పాలనకు.. నేటి పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నదని ఎద్దేవా చేశారు. గ్యారెంటీల పేరుతో జనాలను మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వానికి ఎంపీ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

మీ గొంతును ఢిల్లీలో వినిపిస్తా..

మాట్లాడుతున్నఆ ర్ఎస్ ప్రవీణ్‌కుమార్

- చెప్పులు కుట్టే చేతులు చరిత్ర రాయాలి
- మాదిగలనువిస్మ రించిన కాంగ్రెస్ సర్కారు
- బీఆర్ఎస్‌నా గర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిఆ ర్ఎస్పీ
- కొల్లాపూర్‌లో మహనీయుల జయంతిఉ త్సవాల సభ

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 30 : 'మీరు ఎందరికో అవకాశమిచ్చి పార్లమెంట్‌కు పంపారు కానీ.. మీ కలలను వారు నెరవేర్చలేదు.. అందుకే ఈసారి నన్ను ఆశీర్వదించి ఈవీఎంలో కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి.. ఢిల్లీ గడ్డపై మీ గొంతుకను వినిపిస్తాను' అని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను విస్మరించిందని, వారి సత్తా ఏంటో ఈ ఎన్నికల్లో చూపాలని ఆయన పిలుపునిచ్చారు. మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుడు లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్పీ హాజరై మాట్లాడుతూ.. తాను ఎంపీగా గెలిచాక పనిచేయకపోతే కొల్లాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో రాళ్లతో కొ ట్టండన్నారు. కొందరు దుర్మార్గులు, మోసగాళ్లు అమ్ముడుపోయినా.. మంగి విజయ్, మీసాల రామన్నలాంటి వారు అద్భుతంగా పనిచేస్తున్నారన్నారు. ఈక్రమంలో ఆర్ఎస్పీ మాట్లాడుతుండగా కరెంట్ పోయింది. దీంతో స్పందించిన ఆయన 'నేను ఎప్పుడు మాట్లాడినా కరెంట్ పోతది.. ఇది కాం గ్రెస్ ప్రభుత్వ అసమర్థత పాలన' అని అసహనం వ్యక్తం చేశారు. మన బిడ్డలు ప్రపంచంలో అగ్రగామిగా ఎదిగేందుకు తనను పార్లమెంట్‌కు పంపాలని.. అంత వరకు పాటల ద్వారా ఆమనగల్లు, కల్వకుర్తి, అచ్చంపేట ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజా చైతన్యం చేయాలని కవి, ప్రముఖ గాయకుడు గిద్దె రాంనర్సయ్యకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో నాలుగులక్షల మంది మాదిగలున్నారని గుర్తు చేశారు. ఎందరికో ఎంపీగా అవకాశమిస్తే వారంతా పదవులు పొంది ప్రజలను విస్మరించారని విచారం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల కండ్లల్లో కన్నీటిని చూడలేక నెలకు రూ. 2.40లక్షల జీతాన్ని వదులుకొని రాజకీయాల్లో వచ్చానన్నారు. గురుకులాల కార్యదర్శిగా ఆయన ఆధ్వర్యంలో ఉన్నత స్థాయికి ఎదిగిన పలువురు విద్యార్థుల ఫొటోలు, వారి జీతాలను సభికులకు వివరించారు. 'మీ బిడ్డలు నాలాగా ఎదగాలనుకుంటే మే 13న కారుగుర్తుకు ఓటేసి, వేయించి నన్ను గెలిపించండి' అని అభ్యర్థించారు. బీజేపీ అభ్యర్థి భరత్‌కు ఎలాంటి అనుభవం లేదని.. స్థానికేతరుడైన మల్లు రవికి రెండుసార్లు ఎంపీగా అవకాశమిస్తే ఇరగబెట్టిందేమీ లేదన్నారు. మన బిడ్డలు కూలీలు కారాదని, చెప్పులు కుట్టే చేతులు చరిత్ర రాయాలన్నారు. తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషిచేస్తానన్నారు. అన్ని వర్గాలు సంఘటితమై తనను ఎంపీగా గెలిపించాలని కోరారు. అనంతరం కవి, గాయకుడు మీసాల రాము ఆర్ఎస్పీపై రచించి పాడిన పాటల సీడీని ఆవిష్కరించారు. సమావేశంలో విజయ్, మణ్యం తదితరులు ఉన్నారు.

'పది'లో బాలికలదే హవా

- రాష్ట్రంలో నారాయణపేట జిల్లాకు 15వ స్థానం
- జోగుళాంబ గద్వాలకు 32వ స్థానం
- జూన్ 3నుంచి సప్లిమెంటరీ పరీక్షలు
- ఫలించనివిద్యా శాఖ చర్యలు
- నాలుగు జిల్లాల్లోనూ పడిపోయినఫ లితాలు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ) : పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిల హవా కొనసాగింది. విద్యాశాఖ మంగళవారం వెల్లడించిన ఫలితాల్లో రాష్ట్రంలోనే నారాయణపేట 15వ స్థానంలో నిలువగా, గద్వాల 32వ స్థానంలో నిలిచింది. ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలను సాధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను జిల్లాల ఉన్నతాధికారులుఅ భినందించారు.

సత్తాచాటిన బాలికలు..

గత మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా పరీక్షలు జరుగగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రుల ఉత్కంఠకు తెరపడింది. ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువగా.. నారాయణపేట 93.13శాతంతో 15వ స్థానంలో.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. నాగర్‌కర్నూల్ (91.57 శాతం) 23వ స్థానం, మహబూబ్‌నగర్ (89.47) 28వ స్థానంలో, వనపర్తి(86.93) 29వ స్థానంలో, గద్వాల (81.38) 32వ స్థానంలో నిలిచాయి. ఐదు జిల్లాల్లోనూ బాలికలే అధిక శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులతోపాటు హెచ్ఎంలు, ఉపాధ్యాయులను డీఈవోలు, కలెక్టర్లు అభినందించారు. నాగర్‌కర్నూల్‌జిల్లాలో 78 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. గతేడాది కంటే 1.5శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలతో పాటు రీకౌంటింగ్, సప్లిమెంటరీ పరీక్షల తేదీలను కూడా విద్యాశాఖ ప్రకటించింది. పదిహేను రోజుల్లో సబ్జెక్టుకు రూ.500చొప్పున ఫీజు చెల్లించి రీకౌంటింగ్ చేయించుకోవచ్చు. జవాబు పత్రం ఫొటో కాపీ కోసం రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుంది. ఇక సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు ఉదయం 9:30 నుంచి 12:30గంటల వరకు నిర్వహించనున్నారు. వందశాతం ఉత్తీర్ణత కోసం విద్యాశాఖ చేపట్టిన చర్యలు పూర్తిస్థాయిలో ఫలించలేదు. నారాయణపేట 15వ స్థానంలో నిలువగా.. మిగిలిన నాలుగు జిల్లాలో 20కంటే దిగువ స్థానంలో పడిపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మంచిగా చదివే విద్యార్థులపై శ్రద్ధ ఉంచి.. వెనుకబడిన విద్యార్థులను పట్టించుకోకపోవడానికి ఉమ్మడి పాలమూరు ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు సైతం ఇదే ఒరవడిని కొనసాగించాయి.

కరువును తెచ్చింది కాంగ్రెస్సే..



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం

- ఆరు గ్యారెంటీలు ఆర్భాటానికే..
- అక్షింతలు పంపితే బీజేపీకి ఓట్లు వేస్తారా?
- మళ్లీ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే..
- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- హాని చేసే కంపెనీలను రానివ్వం
- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
- కోస్గి మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

కోస్గి, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే కరువును వెంట తీసుకొచ్చిందని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి కోస్గిలోని సర్జఖాన్‌పేట్ నుంచి శ్రీకారం చుట్టారు. మంగళవారం సర్జఖాన్‌పేట్, తోగాపూర్, నాచారం, చంద్రవంచ, కొత్తపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించగా ప్రజలు భారీగా హాజరై స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఐదు నెలలు గడిచినా హామీల అమలులో విఫలమైందన్నారు. తొమ్మిదేండ్లు రాష్ట్రాన్ని కేసీఆర్ అద్భుతంగా పాలించారని.. రేవంత్‌రెడ్డికి ప్రభుత్వాన్ని నడిపించడం చేతకావడంలేదని ఎద్దేవా చేశారు. రైతుబంధు అడిగితే ఓ కాంగ్రెస్ మంత్రి చెప్పుతో కొడ్తతమని అంటున్నడు. రూ.2లక్షల రుణమాఫీ ఆగస్టు 15లోగా చేస్తామని రేవంత్‌రెడ్డి మరో మోసపూరిత మాట చెబుతున్నాడన్నారు. కల్యాణలక్ష్మి లేదు.. తులం బంగారం లేదు.. రూ.4వేల పింఛన్ లేదు.. రూ. 500కే గ్యాస్ సిలిండర్ లేదని గుర్తు చేశారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో రేవంత్ ప్రజలను తప్పుదోవ పటిస్తున్నారన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ పా లనే శ్రీరామరక్ష అని అన్నారు. మోదీ గత ఎన్నికల్లో 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15లక్షలు జమచేస్తామని, నల్లా ధన్నాన్ని బయటకు తీస్తామని చెప్పి.. మాటతప్పారన్నారు. బీజేపీ పార్టీ దేవుళ్ల పేరుతో ఓట్లు అడుగుతున్నదని, అక్షింతలు పంపిస్తే ఓట్లు వేస్తారా? అని ప్రశ్నించారు. అన్నం పెట్టే నాయకుడు కావాలో.. అక్షింతలు పంపే నాయకుడు కావాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే కొ డంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మళ్లీ గెలిచినట్లేనన్నారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎ మ్మెల్యే పట్నం మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అ య్యాక కొడంగల్‌కు చేసిందేమీలేదన్నారు. దుద్యాల్ మండలగచర్లలో ఫార్మా కంపెనీలను తీసుకొస్తే.. కలుషితాలతో ప్రజలు నష్టపోతారనే విషయం అయనకు తెలియదా అని ప్రశ్నించారు. మనకు హాని చేసే కంపెనీలను కొడంగల్‌కు రానివ్వమని, ధర్నాలు చేస్తే నా అడ్డుకుంటామన్నారు. ఆ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో కేసీఆర్ కిట్ల పంపిణీని పూర్తిగా బంద్ చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ కేసీఆర్‌కు మించిన పాలన చేస్తుందనుకుంటే.. కిరణ్‌కుమార్‌రెడ్డి పాలనకంటే ఘోరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఎ న్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొడంగల్ ఎన్నికల ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, వైస్ఎంపీపీ సాయిలు, కౌన్సిలర్లు జనార్దన్‌రెడ్డి, బందె ప్ప, కోస్గి బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు వెంకట్ నర్సింహులు, నాయకులు రాజు, నరేందర్‌రెడ్డి, సుభాష్, నిరంజన్‌రెడ్డి, సాయప్ప, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

సర్జఖాన్‌పేట్ ప్రచారానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ మమత, యాజమాన్యం

పది ఫలితాల్లో 'రెయిన్‌బో' ప్రభంజనం

పాలమూరు, ఏప్రిల్ 30 : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పాలమూరులోని రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మస్తబ్‌ఇంద్ మహమ్మద్, సయ్యద్ మిస్బాఉద్దీన్, అనిమిత్ ప్రీతం, మెతుకు శైలజ, అందె రోహిత్, ముసలి సాయికాంత్‌రెడ్డి, కే.శ్రీనాథ్‌రెడ్డి, ఆర్.పల్లవిక, ఫాతిమా ఖదీర్, ఎం. నక్షత్ర, జీ.సాయిశ్రీరెడ్డి, వీ.నందిని, బీ.వెష్ణవి 10 జీపీఏ సాధించారు. తొమ్మిది మంది 9.8జీపీఏ, ఐదుగురు 9.7జీపీఏ, ఐదుగురు 9.5జీపీఏ, ఆరుగురు 9.3 జీపీఏ సాధించారు. అదేవిధంగా ఎనిమిది మంది 9.2 జీపీఏ, ఆరుగురు 9.0జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డా.మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

'పది'లో సత్తా చాటిన 'లిటిల్ స్కాలర్స్'

పాలమూరు, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో మహబూబ్‌నగర్‌లోని లిటిల్ స్కాలర్స్ విద్యార్థులు సత్తా చాటారు. ఆరుగురు విద్యార్థులు 10జీపీఏ సాధించగా నలుగురు 9.8 జీపీఏ, 26మంది 9.7నుంచి 9.0 వరకు.. విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను స్కూల్ యాజమాన్యం అభినందించింది. పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీ జలజం సత్యనారాయణ ఆలోచనలకు అనుగుణంగా మున్ముందు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తామని యాజమాన్యం స్పష్టం చేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న లిటిల్‌స్కాలర్స్ పాఠశాల యాజమాన్యం

హత్య కేసును ఛేదించిన పోలీసులు

నారాయణపేట, ఏప్రిల్ 30 : ఈనెల 25న దామరగిద్ద మండల కేంద్రంలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని రిమాండ్ తరలించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తన కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. దామరగిద్దకు చెందిన లక్ష్మప్పకు ఎనిమిదేండ్ల కిందట భార్య చనిపోయింది. ఆయనకున్న ఇద్దరు కూతుళ్లలో ఒకరు కర్ణాటకలో, మరొకరు హైదరాబాద్‌లో ఉంటున్నా రు. లక్ష్మప్ప ఈనెల 25న దామరగిద్దలోని కల్లు దుకాణంలో కల్లు సేవిస్తుండగా, అదే మండలం గడిమున్కన్‌పల్లికి చెందిన సవిత (60) ఓ చిన్నారితో కల్లు దుకాణానికి వచ్చి తన తో డబ్బులు లేవని, కల్లు పోయమని లక్ష్మప్పను అడిగింది. ఇద్దరు కల్లు సేవించి ఫోన్‌నంబర్లు ఇచ్చి పుచ్చుకున్నారు. అయితే సవితపై లైంగికదాడి చేయాలని లక్ష్మప్ప పాపను ఇంటి వద్ద వదిలేసి వస్తే కల్లు పోపిస్తానని చెప్పాడు. దీంతో సవిత చిన్నారిని వదిలి మధ్యాహ్నం 2గంటల సమయంలో లక్ష్మప్ప ఇంటికి వచ్చింది. ఇద్ద రు కలిసి కల్లు తాగాక ఆమెపై బలవంతంగా లైంగికదాడి చేశాడు. మరోసారి యత్నించగా అందుకు ఆమె ఒప్పుకోకపోవడంతో కోపంతో లక్ష్మప్ప రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో ఉన్న గొడ్డలి కర్రతో తలపై కొట్టి హత్య చేసి ఆమెతో ఉన్న సెల్‌ఫోన్‌ను ఇం టి పక్కలో ఉన్న పొలంలో విసిరేశాడు. మరుసటి రోజు 26వ తేదీన కర్ణాటకలోని కేసారం గ్రామం లో తన అక్క కొడుకు వివాహానికి వెళ్లి సాయం త్రం దామరగిద్దకు వచ్చాడు. ఆ రోజు గ్రామంలో బాలప్ప అనే వ్యక్తి చనిపోవడంతో రాత్రంతా అక్కడే ఉన్నాడు. మరుసటి రోజు ఇంటికి వెళ్ల గా శవం వాసన వస్తుండడంతో భయపడి డయల్ 100కు ఫోన్ చేసి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ మహిళను హత్య చేసి తాళం వేసి వెళ్లారని పోలీసులకు తప్పుడు సమాచారమిచ్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. డీఎస్పీ లింగయ్య ఆధ్వర్యంలో సీఐ శివశంకర్, ఎస్సై వసంత కేసును విచారణ చేసి మంగళవారం పేటలో నిందితుడు లక్ష్మప్పను పట్టుకొని విచారించారు. హత్యకు ఉపయోగించిన గొడ్డలి కర్ర, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. కేసును ఛేదించడంలో కృషి చేసిన డీఎస్పీ, సీఐ, ఎస్సైలను అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో గెలాక్సీ విజయభేరి

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ భానుప్రకాశ్, ఉపాధ్యాయులు

పాలమూరు, ఏప్రిల్ 30 : మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో పాలమూరులోని గెలాక్సీ పాఠశాల విద్యార్థులు 10 జీపీఏ గ్రేడ్స్ సాధించారు. ఫలితాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో జీ.వివేక్‌దత్త, ఎన్.సర్వఘ్ను 10జీపీఏ సాధించారు. 38 మందిలో 18మంది 9జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా 10 జీపీఏ సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కరస్పాండెంట్ భానుప్రకాశ్‌తోపాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

టెన్త్‌లో 'అపెక్స్' విజయ దుందుభి

ఉత్తమ ఫలితాలు సాధించిన అపెక్స్ విద్యార్థులు

పాలమూరు, ఏప్రిల్ 30 : మహబూబ్‌నగర్‌లోని అపెక్స్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. 13మంది విద్యార్థులు (వీ.తేజస్విని, సుమయ్యముస్కాన్, వీ.యశస్విని, ఏ. సహర్ష, ఎం.నరహరి, లిజా మహిన్, జీ. సాయిచరణ్, ఆర్.గణేశ్‌నాయక్, రహమతుల్లాఖాన్, ఎం.నవీన్‌కుమార్, ఎం.మోక్షిత, జీ.మీనాక్షి, ఏ.అఖిల్‌చారి) 10జీపీఏ సాధించా రు. అదేవిధంగా ఎనిమిది మంది 9.8జీపీఏ, పదిమంది 9.7జీపీఏ, ఐదుగురు 9.5జీపీఏ సాధించారు. విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కే.శివజ్యోతి, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.